# ఆకలి ::

రచన :
వరదా గోపాలరావు

చేస్తున్న ఉద్యోగమూపోయి పదిహేను రోజులపైగా అయింది. దగ్గరున్న డబ్బేదో ఈ పదిహేనురోజుల విలాసాలకు కాస్త హరించిపోయింది. ప్రస్తుతం జేబు ఖాళీ—

మొన్న అంటే శనివారము నాడు మధ్యాహ్నం తిన్న మెతుకులు నేను-ఈ మూడురోజులనుండి పిడికెడు మెతుకులకు కూడా నోచుకోక పోయేసరికి యిక ఉదరేశ్వరుడ్ని జలాభిషేకముతోనే తృప్తిపెట్టవలసి వచ్చింది.

క్షుద్రాగ్ని ప్రేగులను దహించి పారేస్తుంది. నీరసం నరాలను త్రొక్కిపెడ్తుంది. ఆఖరికి కాఫీ నీళ్లతోనైనా కడుపులో మంటను కొద్దిగా చల్లార్చుకుందామని ఆత్మాభిమానమన్నది వదులుకొని కనబడ్డ మిత్రునల్లా అర్థించేను—అయినా ఫలితంమాత్రం శూన్యం—

మిత్రుడు శంకరం లోగడ ఎప్పుడో రూపాయి పుచ్చుకున్నట్లు జ్ఞాపకం-వాడయిన ఈ సమయములో నా ఎదాన్న కొడ్తాడేమోయన్న ఆశతో వాడికోసం వెళ్లి వాడి దర్శనాన్ని పొందలేక నిరాశతో తిరిగి మెయిన్ రోడ్డుపైబడి వెళ్లిపోవస్తున్నా—

టవరుక్లాకు దగ్గరకు వచ్చేసరికి పండ్రెండున్నర యింది. ఒంటిలో చెప్పలేని నీర్సం.. కడుపులో భరించలేని మంట...ఎదురయిన పరిస్థితులకు చింతిల్లుతూ... నడవడానికి కాళ్లు అశక్తతను ప్రదర్శిస్తున్నా లెక్క చేయక అడుగులు బరువుగా వేసుకుంటు నడుచుకు వస్తున్నా యింకే మిత్రుడైన కనబడతాడేమోయన్న ఆశతో...

మురళీకేఫ్ సమీపానికి వచ్చేను. కాళ్లు పీకుతుంటే ప్రక్కనేయున్న యింటి అరుగుమీద కూర్చున్నా— ఆకలి ప్రేగులను దహించి పారేస్తుంది ఒక ప్రక్క— నిముషాలు గడిచిపోతున్నాయి. త్రోవను పోయేవారిని చూసుకుంటు నేను అలాగే కూర్చున్నా...

కడుపులోని కాముడు ఏదో గొణగడము ఆరంభించేడు. "అబ్బబ్బ...మూడు రోజులయింది తిన్న పిండా కూడు...అప్పటినుంచి పిడికెడు మెతుకులకుకూడా... మెతుకులు లేకపోతే పీడాపోయే—ఆఖరికి కాఫీ నీళ్లైనా నా ఎదాన్నకొడితే...అబ్బబ్బ—" అంటు అలా అరుస్తునేయున్నాడు కడుపులోని కాముడు-

"చూస్తున్నావా మరి...ఈ మూడు రోజులనుండి నీకోసం ఎంత శ్రమపడ్తున్నానో—మరి నా ప్రయత్నంలో ఏమైనా లోపముందా చెప్పు.." అన్నా ఊరుకోలేక-

"వల్లకాటికి అ సొదంతా ఎందుకులేగాని...మరి ఈ వేళైనా నా మొఖాన్న యిన్ని కాఫీనీళ్లుపోసే దారి ఉందా...? లేదా చెప్పు .."

"యిదిగో—మరి నీవలా నిరాశపడ్తే యిక లాభం లేదు...చూచేవా షేక్స్పియర్ ఏమన్నాడో...ట్రై అండ్ ట్రై అన్నాడు. అంటే ప్రయత్నించు ప్రయత్నించు అని అర్థమన్నమాట—మనముకూడా అతను చెప్పే జాడలోనే పోతున్నామా మరి— ఏమంటావ్" అని నేనన్నా—

"ఏడ్చినట్లే యుంది నీ వెధవశాస్త్రాలు నువ్వూను .. చస్తుంటే సంధిమంత్రం లాగ...ముందు ఈ అవస్థ అరుణోపాయమేదో చూడక షేక్స్పియర్ ఏదో అన్నాడు బెర్నార్డుషా ఏదో అన్నాడు అంటు కూర్చుంటావేం...?" అడిగేడు కోపంగా—

"యిదిగో నీతో ఒక్కమాట చెప్తాను ఆలకించు... మహా మహులకుకూడా విధిఘటన అన్నది తప్పలేదు... అటువంటిది కల్తీలేని నరమానవుడ్ని నాకుమాత్రం తప్పుతుందా చెప్పు మరి...ఆనాడు శ్రీరామచంద్రుడే అడవిలోపడి...దుంపలు తింటు ఆకలితో అఘోరించేడు. అటువంటిది ఆయనకే తప్పలేని అవస్థ నాకుమాత్రం... యిదిగో "సంసారం" లో ఆపాట ఆలకించేవా..."తప్ప

లేదే విధిఘటన వారికైనా తప్పునా సామాన్యులకు ఈ వేదనా..." అని—ఏం నేను చెప్పిందంతా ఆలకిస్తున్నావా మరి...అన్నా కడుపులోని కాముడ్ని శాంతింప చేయాలని—

'తగలబడేనట్లే యుంది నీ వైరాగ్యం...యివతల ఈ అవస్థ ఏదో చూడక ఆ వెధవ వేదాంతం అంతా ఎందుకంట..." అంటు ఈమాట కొద్దిగా చిరాకుగానే అడిగేడు కడుపులోని కాముడు—

ఆ చిరాకు చూచేసరికి మరి నేనేమి మాట్లాడలేక పోయేను. అంతలో దూరాన్న కిల్లీకొట్టు దగ్గర ఆనందరావు కనిపించేడు. అతనితో నాకు అంతటి స్నేహము లేకపోయిన ఏదో కొంత ముఖపరిచయము మాత్రముంది-వాడిని చూస్తు ఆలోచనతో కూర్చున్నా—

"ఆయనెవరో తెలిసున్న ముఖంలా ఉందికదా—ఏనో ఆయన్ను..." అంటు కడుపులోని కాముడు మళ్లీ గొణగడము ఆరంభించేడు—

"నిజమే—తెలిసున్న ముఖమే కాని మరి అంతగా పరిచయము మాత్రం లేదాయే—అటువంటప్పుడు అడుగుతే బాగుంటుందా అని ఆలోచిస్తున్నా..."

"వల్లకావి బాగు...ముందు మనపని ఏదో సవరసు అయిపోతుంటే యిపుడు బాగు...చెడ్డయని కూర్చుంటావా...? ఏడ్చినట్లేయుంది నీ తెలివి..." అంటు మందలించేడు.—

"అయితే...సరే...అడిగి చూస్తాను..." అంటు కూర్చున్నవాడినల్లా లేచి రెండు అడుగులు ముందుకు వేసేను—

"ఏమండోయ్...ఆనందరావు గారూ..." అని మెల్లిగా అన్నా—

"ఓ...ఓ...మూర్తిగారా—యిలా వచ్చారేం..." అంటు ఆనందరావు పలకరించేడు—

"ఆ...ఆ...ఏం లేదు..." అని యింకా మెల్లిగా చెప్పుకుంటున్నా—

"ఏడ్చినట్లేయుంది నీ తెలివి—ముందు నీవల్లకాటి గోల ఏదో చెప్పక...ఏమి లేదంటావేమి...?" అంటు కాముడు గొణగడము ఆరంభించేడు—

"ఉంటావా మరి...ఏమిటా తొందర—?" అనే కాముడ్ని మందలిస్తు ఎదురుగా ఆనందరావు ముఖంలోకి చూచేను—

అంతలో ఆనందరావే—"చూచేరు. మూర్తిగారు-క్రిష్ణాలో ఏదో యింగ్లీషు పిక్చరు వచ్చింది కదూ—మేటనీ షోకి వెల్దామని ఉంది—దగ్గర డబ్బు లేమి లేవు — మీ దగ్గర అర్ధైనా రూపాయైనా ఉంటే యిస్తారా ...? మళ్ళీ రెండు రోజులలో యిచ్చేస్తాను—" అంటు అడిగేడు—

ఆ మాటలు ఆలకిస్తుంటే నా మొఖం తిరిగి నట్లనిపించింది—నాలో నేను నవ్వుకున్నా—

"వీడెవడో దరిద్రపు పీనుగలా యున్నాడులే-వెనక్కి తిర్గుదూ—" అంటు కడుపులోని కాముడు గొనుక్కుంటున్నాడు—

"అబ్బే—ప్రస్తుతం దగ్గరేమి లేదండి ఆనందరావు గారు..." అంటు వెనక్కి తిరిగి యిందాకటి అరుగు మీదనే వచ్చి కూర్చున్నా—

నిమషాలు చడిచి పోతున్నాయి. కడుపులోని ఆకలి నన్ను వెర్రెత్తించేస్తుంది.—

"ఈ వేళ కూడా మన పని ఖాళీలాయుంది..." అంటు మళ్ళీ కాముడు గొణుగుడు...

"మరీ నీవలా నిరాశపడ్తే లాభంలేదు తెల్సునా...కొద్దిగా యిలా కొంచుకూర్చుంటే ఎవడైన కనబడ్తాడేమో మరి..." అంటు కాముడి ధైర్యం చెప్పేను—

అంతలో దూరాన్నుండి మిత్రుడు రాజారావు వస్తు—"ఏం రోయి—మూర్తీ యిక్కడ కూర్చున్నావేం..." అంటు పలకరించేడు. వాడిని చూచే సరికి నాలో ఎక్కడలేని ఆశ పుట్టుకొచ్చింది. లేచి నిలబడి "ఏమిరా...రాజారావ్ — నెళ్ళాళ్లనుంచి ఎక్కడ కనబడడము లేదు—ఏం కులాసాగా యున్నావా..." అని నవ్వుతూ అడిగేను.

మళ్ళీ కడుపులోని కాముడు... "ఆఖరికి తగలబడినట్లేయుంది నీ ఎవ్వారం — ముందు నీ చావేదో చూసుకోక వాడికులాసా భోగట్టా నీ కెందు కంట-" అంటు గొణుగుడు ఆరంభించేడు.

"ఉంటావా మరి - తొందరపడ్తే ఎలా ...?" కాముణ్ని మందలిస్తు... "ఒరే బ్రదర్ దగ్గర అర్ధైనా రూపాయైనా ఉంటే యిద్దూ—మళ్లీ రెండు రోజులలో చూచి యిచ్చేస్తాను—" అంటు రాజారావును అడిగేను ప్రాధేయముగ —

"సారీ ... లేదు బ్రదర్—పర్సు యింటి దగ్గర మర్చి పోయేనురా..." అంటూనే రాజారావు ముందుకు నడిచేడు.

నేను దెబ్బతిన్న హృదయముతో అలా నిలబడి పోయేను. "ఈ వేళ మన పని మండి నట్లేయుందిలే..." అంటు కాముడు నిరాశతో గొణగడము మొదలు పెట్టేడు మళ్లీ —

అంతలో నా దృష్టి ఎదురుగాయున్న మురళి కేఫ్ వైపు మళ్లింది. లోపలనుండి ప్లేట్ల చప్పుడు...సర్వర్ల కేకలు జోరుగా వినబడ్తున్నాయి. ఆశగా అటు ప్రక్క చూస్తు వెర్రిగా నిలబడ్డా—వచ్చే పోయే జనంతో క్లబ్బు కిటకిట లాడ్తుంది—

"వెధవది ఈ సమయములో మన మంట కొద్దిగా తగ్గడానికి ఒక దోసె అరకప్పు కాఫీ పడిన బాగున్ను—" అంటు కడుపులోని కాముడు లొట్టలు వేయడము మొదలు పెట్టేడు—

"అవును-అది నిజమే కాని...దానికైనా ఎలా చెప్పుమరి...." అని నేనన్నా.

"దాని గురించే కొద్దిగా ఆలోచించాలి యిపుడు..."

"ఏమిటి ఆలోచించడము నా బొంద - దగ్గర దమ్మిడి లేదాయే - కనబడిన మిత్రునల్లా అడిగేనా మరి...ఎవడైనా నా ఎదాన్న కొట్టేడా చెప్పు..." అన్నా బాధగా.

"ఆలా అయితే...దానికి తగ్గ ఉపాయ మాలోచించాలి కాని...

"ఉపాయమా, అంటే..." అడిగేను ఆశ్చర్యంగా—


## HIGH LIGHTS OF OUR FINANCIAL OPERATIONS AS AT 31st December 1953.

| | | | |
|---|---|---|---|
| Our Policyholders number | .... | | 1,16,923 |
| Life Assurances in Force exceed | .... | Rs. | 26 96,57,000 |
| Total Assets exceed | .... | Rs. | 8,37,53,000 |
| Total Income exceed | .... | Rs. | 1,48,69,000 |
| Life Assurance Fund | .... | Rs. | 7,48 98,593 |
| Total Claims paid in 1953 | .... | Rs. | 40,00,256 |

***Policyholders' Funds vested in the Official Trustee of Madras exceed Rs. 8 Crores.***

(Disability Benefits free. Accident Benefit at Rs. 1-8-0 per thousand extra.

***Ask for Particulars of our ESTATE DUTY POLICY.***

**The United India Life Assurance Company, Ltd.,**

(Established: 1906)

**HEAD OFFICE: MADRAS-1.**

"అయితే... నే చెప్పినట్లు చేస్తావా మరి..." అడిగేడు కడుపులోని కాముడు—

నేను ఆశగా "సరి సరే అదేదో చెప్పు చూద్దాం" అన్నా—

"ఆ మరేం లేదు.... తీవిగా క్లబ్బులోని దూరడము...హాయిగా టేబిలముందు కూర్చోడము...నీకు కావలసినవి తెప్పించుకు తినడము..." అంటు కాముడు చెప్పబోతున్నాడు.—

"ఏడ్చినట్లేయుంది నీ వెధవ సలహానువ్వూను... దగ్గర డోకరు లేదని నేను ఏడుస్తుంటే...మరి నన్నేలాగ తినమన్నావ్" అన్నా చిరాకుగా—

"ఉంటావా మరి ...కొసవరకు చెప్పనీయకుండా మధ్యను నీ అడ్డు ప్రశ్న లేమిటి...?" అడిగేడు కోపంగా—

"సరి సరే చెప్పు" అన్నా.

"కడుపు నిండుగా ఆటిఫిన్ ఏదో మెక్కడము... తర్వాత సెర్వరు యిచ్చిన బిల్ పుచ్చుకోడం..."

"తగల బడినట్లే యున్నాయి నీ మాటలు... దగ్గర డబ్బులేనిదే ఆబిల్ ఎలా చెల్లించమన్నావ్..." అడిగేను కోపంగా—

"అబ్బబ్బ, నీతో గొప్ప చికాకు వచ్చిందే... చెప్పిందేదో సాంతం ఆలకించవు మరి ... పానకములో పుడకలా మధ్యను ప్రశ్నల వేస్తావు' అన్నాడు కాముడు చిరాకుగా—

"సరే చెప్పు నీకెందుకా కోపం." అని మెల్లిగా యన్నా—

"అపుడు ఆ బిల్లుపట్టుకో టేబిలు దగ్గర మేనేజరు మంచి గడబిడలో యున్నపుడు సందు చూచి మెల్లిగాజారుకో ...వింటున్నావా మరి..."

"మండినట్లేయుంది నీ ముండ ఉపాయం-మనకు మంచిచెడ్డ అన్నది ఉండాలంటావా? అక్కర్లేదంటావా?" అడిగేను గట్టిగా—

"వల్లకాటి మంచి - అసలే మన పని హైరానగా ఉంటే...ముందు ఈ అవస్థ ఏదో తెల్లారడము చూసుకుంటావా? మంచిచెడ్డ అని పట్టు కూర్చుంటావా" అడిగేడు చిరాకుగా.

"అంతే యంటావా? అడిగేను.

"అంత కాక పోతే యింకేముంది - వేగములే..."

"మరి ఒక వేళ ఆ సమయములో పట్టుబడి పోతే" అన్నా జంకుగా—

"వెధవ చచ్చు సంశేహాలు - నువ్వూను...ఆపాటి తెలివి తేటలు మనకు తెల్లారేయా-ఆ జాగ్రత్త మీద నే జారుకుంటావు కాని..." అని కడుపులోని కాముడు నన్ను మందలించి - "లే - పద - యింకా నిలబడి ఆలోచిస్తావేం -" అంటు హెచ్చరించేడు—

అడుగులు మెల్లిగా వేసుకుంటు ఎదుటి క్లబ్బులోకి మెల్లిగా జొరబడ్డా. ప్లేట్ల చప్పుడు ... సర్వర్ల కేకలు...ఫలహారకుల గడబిడ ... చెవులకు జోరుగా శ్రావ్యమవు తున్నాయి. మెల్లగా ఒక టేబిలుముందు కూర్చున్నా - గుండెలు బితుకు బితుకు మంటునే యున్నాయి - భయాన్ని అణిచిపెట్టి ధైర్యాన్ని వహించేను.

సర్వరు "ఏమి కావాలంటు...?" తన ధర్మం ప్రకారం అడిగేడు. కావలసినవి ఏవో తెప్పించుకు తిన్నా ధైర్యంగా...మరుక్షణములోనే సర్వరు అందించిన బిల్లు చేతికి వచ్చింది-కండ్లతో బిల్లు నొక మాటు తీక్షణంగా చూసేను - మొత్తం ఎంతో వ్రాసియుంది. ఎంతయితే మాత్రం డబ్బుండి ఏడిస్తే కదూ చెల్లించడానికి...? సులువు చూచి జారుకోవాలనే ప్రయత్నములో యున్నా—మేనేజరు టేబిలు ముందు కొద్దిగా దొమ్మిగానే యుంది — యిదే మంచి సమయమురా అనుకొని ఆ ప్రక్కనుండి రెండు అడుగులు ముందుకు వేయ బోయే...

యింతకీ ఆ మేనేజరు ముండాకొడుకు ఉగ్గండుడులా యున్నాడు — ఎదురుగ అంత దొమ్మిగా యున్న... ప్రక్కనుండి జారుకుంటున్న నన్ను ఎలాగ చూచేడో పీడమ్మ కడుపు మాడ... "ఏమి సార్ బిల్—" అని గట్టిగా అరచేడు.

ఆ అరుపు నా చెవులలో పడే సరికి నా అవస్థ ఆ భగవంతునికే తెలియాలి. నోట మాట రాక...

కండ్లు తేల వేసి...శిలా ప్రతిమవలె వెర్రిగా నిలబడి పోయేను. ఆ సమయములో పైత్య వికారలక్షణాలన్ని నన్ను ఆవహించేయని చెప్పాలి—

"ఏమయ్యా - బిల్ అంటే మాట్లాడ వేం..." అంటు మేనేజరు కూర్చున్న వాడల్లా లేచి...నా ముందుకు వచ్చి గద్దించి అడిగేడు.

జవాబుకు నోట మాట రాక వెర్రిగా మేనేజరు మొఖంలోకి చూస్తు ఊరుకున్నా అక్కడున్న నల్గురు నా ముందు చేరేరు. మేనేజరు తన నోటి కొచ్చినట్లు అలాఅరుస్తునే యున్నాడు. వాడి అరుపుకు తోడుగా చుట్టు చేరిన నల్గురు కూడా తమకు తోచినట్లు దీవనాపుష్పాలు నాపై జల్లుతున్నారు. యిక సిగ్గు చెందిన హృదయముతో నల్గురివైపు చూడలేక బుర్ర వంచుకున్నా—

కడుపులోని కాముడు మాత్రం - "అబ్బ - యిప్పటికి మంట ఏదో చల్లారిందిరా బాబు...మూడు రోజుల నుండి ఒక్కలాగే చచ్చేను..." అంటు వోట్లు వేయడము మొదలు పెట్టేడు.

నేను మాత్రం యిపుడు ఈ అవస్థనుండి ఎలాబయట పడడమా...? అనే ఆలోచనలో యున్నా - అక్కడున్న నల్గురు మేనేజరును ఏవో భోధపర్చి...కొద్దిగా శాంతానికి తీసుకు వచ్చేరు. మేనేజరు యిక చేసేదేమి లేదన్నో...లేక నల్గరి చెప్పిన మాటలు వినాలనో మొత్తం మీద కోపాన్ని కొంత తగ్గించి.. "ఛో... పైకి - యిలాంటి మాధర్చతో పనులు మరెక్కడ చేయకు - డబ్బులు లేక పోయిన పెద్ద మనిషిలా టిపిన్ మెక్కేవు -" అంటు ఆఖరికి రెండు చీవాట్లు పెట్టి నాకు విడుదల యిచ్చేడు - నేను బ్రతుకుజీవుడా అనుకొంటు క్లబ్బునుంచి బయట బడ్డా......


# The New Guardian of India Life Insurance Co., Ltd.

**H. O. MADRAS.**

(Estd: 1934)

(*Chairman:*—**Sri AR Ramanathan**)

RECORD OF PROGRESS DURING 1953.

| | | | |
|---|---|---|---|
| BUSINESS IN FORCE | Exceeds | .... | Rs. 3¼ CRORES. |
| NEW BUSINESS COMPLETED | ,, | .... | Rs. 52 LAKHS. |
| LIFE ASSURANCE FUND | ,, | .... | Rs. 76 LAKHS. |
| TOTAL ASSETS | Exceed | .... | Rs. 83 LAKHS. |

Liberal Policy conditions, decent Bonus to Policyholders and prompt payment of Claims are among the characteristic features of the Company's working.

A Policy in this sound Life Office is an excellent asset; its Agency is a valuable business connection.

**THE NEW GUARDIAN OF INDIA LIFE INSURANCE CO., LTD.,**

***Head Office:***

**"United India Life Buildings",**

**ESPLANADE, MADRAS.**